APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 24- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 342 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



యాదాద్రీశుడికి రూ.2,45కోట్ల నగదు 2 లో..



పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ 2 లో..



# లోకల్ పోల్స్.. మనకు ప్రీ ఫైనల్స్



- స్థానిక సమరంపై బీఆర్ఎస్ ఉపనేత కేటీఆర్ అభిప్రాయం
- జెడ్పీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- పల్లె పోరులో సత్తా చాటాలంటూ గులాబీ దళానికి జోష్
- కెసిఆర్ కీలకం కావాలంటే లోకల్ ఫైట్ గెలవాలని సూచన
- బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు కాంగ్రెస్, బిజెపి నేతలు
- కండువా కప్పి ఆహ్వానిస్తూ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు బీఆర్ఎస్ పార్టీకి మలుపు అని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ పార్టీ సిద్ధమని కేటీఆర్ చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి ప్రీ ఫైనల్స్ లాంటివన్నారు. ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సన్నద్ధం కావాలని కూడా ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మళ్ళీ కేసీఆర్ కీలకం కావాలంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు ముఖ్యమని కేటీఆర్ చెప్పారు. బుధవారం తెలంగాణ భవన్లో కేటీఆర్ పార్టీ శ్రేణులతో భేటీ అయిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్న కేటీఆర్.. పోటీచేసే అభ్యర్థులపై స్థానిక బీఆర్ఎస్ నేతలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా అప్పుడు సెట్ రైట్ అవుతారని కెటిఆర్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, కేటీఆర్ టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని పార్టీ క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి

మిగతా 2వ పేజీలో..

# బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

- తెలంగాణ నేతలకు బిజెపి అన్యాయం చేస్తోంది
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు.గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం

మిగతా 2వ పేజీలో..

## బిసి బిల్లుపై తాత్సారం

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనే లేవు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

-2లో..



## హాస్టళ్లకు ఫైన్ రైస్

- హాస్టళ్లో ఇక స్టీల్ పాత్రల వినియోగం
- గురుకులాల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంపొందించాలి
- ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడి

-2లో..



## ఆర్టీసీని అడుగంటిచారు!

- ఓ దశలో మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల బాటలోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

-2లో..

# పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

- ముఖ్యమంత్రి రేవంత్ సంకల్పం కూడా ఇదే
- సచివాలయంలో ఫిక్కీ, సిఐఐ సంస్థలతో శ్రీధర్ బాబు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి.. ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీఎస్‌టీఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమా వేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రా మికవేత్తలకు అన్ని రకాలుగా

మిగతా 2వ పేజీలో..



# నక్షాలకు తుదిరూపు

- ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
- 413 గ్రామాలకు నక్షాలు లేకున్నా పట్టించుకోని బిఆర్ఎస్
- సర్వేపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్- నీలగిరివార్త :**
దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకుగాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో..

## కోర్టు చెప్పినట్లు చేస్తున్నాం..

- కంచగచ్చిబౌలి వివాదంపై సర్కారు అఫిడవిట్
- సమాధానం కోసం సమయం కోరిన ప్రతివాదులు
- విచారణ ఆగస్టు 13కు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

-2లో..

## 29.. డేట్ ఫిక్స్

- ఆపరేషన్ సిందూర్‌పై ఈ నెల 29న చర్చ
- బిఎసి మీటింగ్‌లో అంగీకరించిన ప్రభుత్వం

-2లో..

## వేధిస్తున్నారు!

- కోర్టుకెక్కిన ప్రభాకర్‌రావు
- సుప్రీంలో పిటీషన్ దాఖలు
- తెలంగాణ సిట్‌పై ఫిర్యాదు

-2లో..

## భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు


- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోదీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

-2లో..

## బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

-2లో..



# వేధిస్తున్నారని కోర్టుకెక్కిన ప్రభాకర్‌రావు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు మరోసారి సుప్రీం కోర్టు తలుపు తట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలుచేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్‌కు పిలుస్తున్నారని వాపోయారు. ఆగస్టు 4న ప్రభాకర్‌రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

# పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ

**మూడోరోజూ ఉభయసభలు వాయిదా**

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచి పెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది.

# కోర్టు చెప్పినట్లు చేస్తున్నాం..

**కంచగచ్చిబౌలి వివాదంపై సర్కారు అఫిడవిట్**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ రిప్లైపై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది.

# బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు బిఆర్ఎస్ మోకాలడ్డుతోందని విమర్శించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాము పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు భాజపా ససేమిరా అంటోందని.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చడం ఎందుకు సాధ్యం కాదన్నారు. అలాంటప్పుడు అసెంబ్లీలో భాజపా ఎమ్మెల్యేలు ఎందుకు అంగీకరించారని ప్రశ్నించారు.

# ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ

**బిఎసిలో అంగీకరించిన ప్రభుత్వం**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు ఎంపీలు మాట్లాడనున్నట్టు ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ఇరు దేశాల మధ్య కొన్ని రోజుల పాటు భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదే పదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని పట్టుబడుతున్నాయి. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

# భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు

- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోదీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్టు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు.అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

# బిసి బిల్లుపై తాత్సారం

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనే లేవు
- వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉపాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరఫున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన ప్రక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయొచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు. అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

# అన్ని హాస్టళ్లకు క్వాలిటీ ఫైన్ రైస్

- హాస్టళ్లో ఇక స్టీల్ పాత్రల వినియోగం
- గురుకులాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలి
- ఓరియంటేషన్ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి

**హైదరాబాద్- నీలగిరివార్త :**



రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన,ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు.వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆదేశించారు. ఇందుకయ్యే ఖర్చుల అంచనా నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా, రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపల్స్‌తో ఒరియంటేషన్ కార్యక్రమం హైదరాబాద్ వేదికగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ అవగాహన పెంపొందించేందుకు మిషన్ ప్రకృతిపై కుదుర్చుకోవడం జరిగింది.ఈసందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల సమస్యలకు పట్టించుకునే నాథుడులేడని ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. ఉద్యోగుల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రిన్సిపాళ్లకు సర్వీస్ మ్యాటర్‌కు సంబంధిత అంశాలను నియమావళి మేరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో విద్యార్థులు డార్మెటరీల్లోనే పాఠాలు విని, అక్కడే తిన్న ఘటనలు విన్నప్పుడు ఎంతో బాధ కలిగింది. ఇకపై హాస్టళ్లను స్వయంగా పర్యటిస్తానన్నారు. సమస్యలు నేరుగా తెలుసుకుంటానని మంత్రి తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకోసం ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా గారికి ఇప్పటికే సూచనలు చేసినట్లు చెప్పారు. ప్రతి హాస్టల్‌కు 15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు.తాను కూడా ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, ఈ గురుకులాల్లోనే చదువుకున్న విద్యార్థినే. బాధ్యతలు తెలిసినవాడినని మంత్రి చెప్పారు. విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా అధ్యాపకులు పనిచేయాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. పిల్లలకు అందించే మెస్ విషయంలో అందులో జరిగే చిన్నపాటి లోటు పాట్లపై ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో బురద జల్లినా, అధి కారులు నిర్లక్ష్యం చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి డా. వి.ఎస్. అలగు వర్షిణి మాట్లాడుతూ ఇంతవరకు గురుకులలో చేపట్టిన విభిన్న వినూత్నమైన కార్యక్రమాలను ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలకు సం బంధించి పూర్తిగా అండదండలు అందిస్తారని చెప్పిన మంత్రికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్టీసీని అడుగంటిచారు!

- ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
- ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
- 200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

**హైదరాబాద్- నీలగిరివార్త :**



గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ నష్టాల నుంచి లాభాల్లోకి వస్తుందని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉండేదని, ఇప్పుడు వారికి డబ్బులు చెల్లిస్తున్నాం అని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసిందన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుందని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఆర్టీసీ వేడుకలునిర్వహించింది. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మంత్రి పొన్నం హాజరై మాట్లాడారు. 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణం పూర్తయిన సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా శాసన సభ వేదిక మహాలక్ష్మి పథకం ప్రారంభించుకున్నాం. ఇప్పటివరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నాం. ఈ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు అభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా వెళ్తున్నారు. ఉద్యోగాలు, షాపింగ్, దేవాలయాలు... ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత ప్రయాణం ఉపయోగించుకుంటున్నారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీని నిర్వీర్యం చేశారు. ఆర్టీసీ ఉంటుందా అని కూడా అనుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుంది. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం, నియామకాలు చేస్తున్నాం అని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుంది.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు-బస్సులకు యజమానులకు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు బస్సులు కొనుగోలు చేసింది. ఇటీవల 150 బస్సులకి కోటి రూపాయల చెక్కులు కూడా అందజేసాము. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అండగా ఉంటుంది. ఈరోజు 97 బస్సు డిపోలు, 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు 6680 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నాం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ-ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని..ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.

# పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

మొదటిపేజీ తరువాయి..

అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతామని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# మనకు ప్రీ ఫైనల్స్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు. మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని విమర్శించారు.

# నక్షాలకు తుదిరూపు

మొదటిపేజీ తరువాయి..

నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ఫ్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# యాదాద్రీశుడికి రూ.2,45 కోట్ల నగదు

**యాదగిరిగుట్ట- నీలగిరివార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తుల రాకతో పాటే ఆదాయం కూడా పెరిగింది. ఆలయంలోని హుండీల్లో గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం లెక్కించారు. ఈ లెక్కింపు ద్వారా రూ.2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వెంకట్రావు తెలిపారు. దీంతో పాటు బంగారం 38 గ్రాములు, వెండి 2,800 గ్రాములు, వివిధ దేశాల కరెన్సీ లభించాయన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 24-7-2025





## ములుగులో ఘనంగా మహాలక్ష్మీ సంబురాలు

**ఉచిత బస్సు ప్రయాణ సంబురాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క**

**మహిళలకు ఇప్పటి వరకు 200 కోట్ల ప్రయాణాలుకల్పించిన ప్రభుత్వం**

**మహిళల ఉచిత బస్సు ప్రయాణ అనుభావాలు తెలుసుకున్న సీతక్క**



(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

ములుగు బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ప్రయాణికులకు స్వీట్లు తినిపించి సంబురాలు నిర్వహించిన మంత్రి సీతక్క.ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చేసిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం.ఉచిత బస్సు ప్రయాన్ని అమలు చేస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మహిళా ప్రయాణికుల తరుపున ధన్యవాదాలు తెలిపిన సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహిళలకు ప్రయాణ భారం లేకండా మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు పూర్తి చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల ఉచిత ప్రయాణంతో రూ.6700 కోట్లు వారికి ఆదా అయ్యిందనిఆ మొత్తాన్ని ఆడబిడ్డల తరుపున ప్రభుత్వమే ఆర్టీసికి చెల్లించిందన్నారు. మహిళల విజయాలను జీర్ణించుకోలేక ఉచిత ప్రయాణాన్ని బీఆఎస్ నేతలు అవహేళన చేస్తున్నారని మండిపడ్డారు. ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మహిళల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. తమది మహిళా పక్షపాత ప్రభుత్వమని అందుకే ఉచిత ప్రయాణంతో పాటు వడ్డీ లేని రుణాలు, రూ.500 కే వంట గ్యాస్, 200 యునిట్ల వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తున్నట్లు చెప్పారు. ములుగులో ఆదునాతన బస్టాండ్ ను నిర్మణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు మేడారం, చుట్టుపక్కల ప్రాంతాలకు భక్తులు, పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నందున బస్సుసర్వీసుల్ని పెంచాలని అధికారులకు సూచించారు అయితే మంత్రి సీతక్క తన హోదాను పక్కన పెట్టి ఆర్టీసీ బస్సులోసాధారణప్రయాణికురాలిగా ప్రయాణించి మహిళలు, ఆర్టీసీ బస్సు, కండక్టర్ తో మాట్లాడి ఉచిత ప్రయాణంపై వారి అభిప్రాయాలు తెల్సుకున్నారు. మంత్రి తమతో పాటు ప్రయాణించి, అప్యాయంగా పలకించడంతో మహిళా ప్రయాణికుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## టిడిపి మండల అధ్యక్షుడిగా కె.ఆనందరావు



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

టిడిపి మండల అధ్యక్షుడిగా కిల్లో ఆనందరావు ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని కిడారి సామిజిక భవనంలో ఆ పార్టీ సంస్థాగత మండల ఎన్నికలను అరకు పార్లమెంటరీ పరిశీలకులు, అరకు నియోజకవర్గ పరిశీలకులు శివరామకృష్ణ, ఆర్టీసీ రిజియన్ చైర్మన్ దొన్నుదొర సమక్షంలో ఎన్నికలను నిర్వహించారు. గ్రామ కమిటి అధ్యక్షులు, కార్యదర్శుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించగా ఆనందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యినట్లు వారు తెలిపారు. పార్టీ పురోగాభివృద్ధికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులను సమన్వయం చేసుకుని పాటుపడాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంలో గిరిజన ప్రజానికం భాగస్వాములయ్యేలా కృషి చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తతు తీసుకున్న కుటుంబ సభ్యులను కలిసిన కలెక్టర్



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ఈనెల ఒకటో తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్లు పంపిణీ, పి4 కార్యక్రమంలో పాల్గొన సందర్భంగా సీఎం కాన్వాయ్ వాహనంలో ప్రయాణించిన కామన్ మ్యాన్ పోసిబాబు కుటుంబానికి , పి 4 కార్యక్రమంలో మూలపర్తి సుజాత కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు పురోగతి పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు.బుధవారం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, జూలై ఒకటవ తేదీన తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పర్యటనలో డప్పు కళాకారుడు, చర్మకారుడి సనమండ్ర పోసిబాబు సాధకబాధకాలను తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వంత ఇంటి నిర్మాణం కోసం, ఉపాధి అవకాశాలు కల్పన కోసం చేయూత నివ్వాలని జిల్లా అధికారులను ఆదేశించడం జరిగిందనీ పేర్కొన్నారు. అదే పర్యటన నేపథ్యంలో పి 4 కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్ర ములపర్తి సుజాత కుటుంబ సభ్యులు కోరిన స్వంత ఇంటి నిర్మాణం కోసం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ లను 100 రోజుల్లో పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. పి 4 కార్యక్రమంలో భాగంగా పోసిబాబు కుటుంబాన్ని దత్తత తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందులో భాగంగా బుధవారం మలకపల్లి గ్రామంలో లబ్ధిదారులు అయిన సనమండ్ర పోసిబాబు , ములపర్తి సుజాత వారి గృహ నిర్మాణ పనులు పురోగతి పై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. గృహ నిర్మాణం పనులు ఆగస్టు 15 నాటికి పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పోసిబాబు కుటుంబానికి జీవనోపాధికి చేయూత నివ్వడం కోసం ప్రతిపాదించిన గోకులం షెడ్యూల్ నిర్మాణం కోసం అవసరమైన మంజూరు ఉత్తర్వులు జారీ, ఆ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో ను ఆదేశించారు. వ్యాపారం కోసం స్థలాన్ని పరిశీలించి ఆ స్థలంలో షాప్ కట్టించాలనిఎమ్మార్వో కి ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలోహౌసింగ్ ఇంచార్జి పీ డి ఎస్ . భాస్కర్ రెడ్డి, హౌసింగ్ డి ఈ టి. శేఖర్ బాబు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఎంపిడివో రెడ్డి, ఆర్ ఐ వి ఆర్ వో లు అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

**మారుతున్న కాలానికి అనుగుణంగా**

**జర్నలిస్టులకు శిక్షణ**

**మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**





నీలగిరి వార్త , రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, ఫ్యాక్ట్ చెక్, మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం-2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు,ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, నాయకులు మాజీద్ ,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి మేకల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి. వెంకటేశం, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రింట్,ఎలక్ట్రానిక్మీడియాజర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి**

**రేణుకుంట్ల ప్రీతం**

**ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి నీ**

**అరికట్టాలని డిమాండ్**

**కార్యక్రమానికి డీవైఎఫ్ఐ యువజన సంఘం**

**సంపూర్ణ మద్దతు**

**భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యం లోఖమ్మం**

**విద్యార్థి సంఘాల బంద్**



చెన్నూరి అన్వేషి (ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ రామగుండం నియోజకవర్గం లో విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన డిమాండ్స్ తో మాట్లాడుతూ విద్యారంగ సమస్యల్ని పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,వెంటనే విడుదల చేయాలని, గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కిమ్ బకాయిలు విడుదల చెయ్యాలని ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలనివిద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని నూతన జాతీయ విద్య విధానం తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని. ప్రభుత్వం వెంటనే దృష్టిసారించి విద్యారంగ సమస్యల్ని సమస్యను పరిష్కరించాలని ఆయనఅన్నారు.రాష్ట్రముఖ్యమంత్రి కి అందాల పోటీల మీద ఉన్న సోయి విద్యార్థుల భవిష్యత్తు మీద లేక పాయే అని, ఆయన విమర్శించారు.పెండింగులో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థలబంద్‌కుసహకరించి,విజయవంతంచేసిన విద్యా సంస్థలకు,ఉపాధ్యాయులకుప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమానికి డీవైఎఫ్ఐ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలిపి జిల్లా కార్యదర్శి కొంటూసాగర్ విద్యారంగ సమస్యల్ని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోడిసెల ప్రణీత్, అభినయ్,రాకేష్ ప్రకాష్,తరుణ్ యూసఫ్ ,అభిలాష్,తదితరులు పాల్గొన్నారు.

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యం లోఖమ్మం విద్యార్థి సంఘాల బంద్

వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు పిలుపునివ్వడంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాలల విద్యార్థులు బంద్ ను జయప్రదం చేశారు. ఎం వెంకటాయపాలెంలోని స్కూల్ బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాపల వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులు తాము చెయ్యబోమని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల పట్ల అదే వైఖరిని కొనసాగిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం అవుతున్నా విద్యారంగ సమస్యలపై కనీస సమీక్ష నిర్వహించలేదు, విద్యాశాఖ మంత్రిని నియమించలేదని మండి పడ్డారు.అంతేకాకుండా విద్యారంగంలో ఖాళీగా ఉన్న అన్ని ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్స్ చార్జీలను, స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ ఇవ్వాలన్నారు. అన్ని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, నాగ, వెంకటేష్, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విభాగం నేతలతో భేటీ అయిన బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ప్రశ్నించే విద్యార్థులపై కేసులు పెట్టే కాంగ్రెస్ పార్టీ**

**పోలీస్ రాజకీయం చెల్లదు : కేటీఆర్**

**విద్యారంగ సమస్యల పైన ప్రశ్నిస్తే విద్యార్థినేతలపై**

**అక్రమ కేసులను నమోదు చేయడం దారుణం**

**విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న ప్రతి ఒక్క**

**విద్యార్థి విభాగం కార్యకర్తకు మొత్తం పార్టీ**

**అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన కేటీఆర్**

**విద్యార్థుల హక్కుల కోసం భారత రాష్ట్ర సమితి**

**పోరాడుతుంది**





నీలగిరి వార్త హైదరాబాద్, జూలై 23

భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ నివాసంలో విద్యార్థి విభాగం నాయకులను కలిసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్రంలో విద్యావ్యవస్థ సంక్షోభనికి చేరిన పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నేతలతో మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు అద్భుతమైన పాత్ర పోషించారు. ఇప్పుడూ ప్రభుత్వం ప్రజా సమస్యలపై విద్యార్థులు పోరాటం చేస్తే, వారిపై అక్రమ కేసులు బనాయించడం దారుణం. ఇది ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు కాంగ్రెస్ చేస్తున్న పోలీస్ రాజకీయం చెల్లదని కేటీఆర్ అన్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతి ఒక్కరికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను రాజకీయ ఆయుధంగా వాడుతున్నది అన్నారు. విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించిన రాష్ట్ర ప్రభుత్వం, దాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థులపై అడ్డగోలుగా కేసులు నమోదు చేస్తోంది. సోషల్ మీడియాలో నల్లబాలుకు రీట్వీట్ చేసినా కేసు, మీడియా సంస్థల ముందు శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్లినా అక్రమ కేసులు. అంతేకాకుండా గెల్లు శ్రీనివాస్ గారి భార్య గెల్లు శ్వేత ఇంటిలో ఉన్నప్పటికీ కేసు పెట్టి పోలీస్ స్టేషన్‌కు పిలవడం రాష్ట్రంలో నెలకొన్న రాచక పరిస్థితులకు నిదర్శనం అని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో పోలీసులు బడుగు, బలహీన వర్గాలపై కేసులు మోపుతున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు. రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో కొనసాగుతున్న అణిచివేత పరిపాలన పై ఎందుకు నోరు మెదపడం లేదు?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం 20 నెలల్లోనే విద్యారంగాన్ని పతన స్థితికి నెట్టింది. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుంది. విద్యార్థుల హక్కుల కోసం పోరాడే ప్రతి %దీ=ాం% కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుంది," అని భరోసా ఇచ్చారు. విద్యార్థి నాయకులకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది. గాయపడిన విద్యార్థి నాయకుడు, మెడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ నర్సింగ్ తో నేను స్వయంగా కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందేలా నేతలకు ఆదేశించారూ. విద్యారంగ సమస్యలపై పోరాడే ప్రతి ఒక్క విద్యార్థి విభాగం కార్యకర్తకు మొత్తం పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన విద్యార్థులతో కేటీఆర్ ముచ్చటించారు.విద్యార్థి విభాగం నేతలు మాట్లాడుతూ, కేటీఆర్ గారు స్వయంగా వచ్చి మాతో కలిసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆయన నాయకత్వంలో %దీ=ాం% మరిన్ని విద్యార్థి ఉద్యమాలను కార్యక్రమాలు చేపడుతుందిని తెలిపారు.

# నారాయణఖేడ్ బిసి గర్ల్స్ హాస్టల్ వార్డెన్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి




నీలగిరి వార్త నారాయణఖేడ్ జూలై 23:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని బీసీ హాస్టల్ వార్డెన్ కుమారుడు విద్యార్థిలను వేధించినందుకు ఫోక్ చట్టం కింద అరెస్ట్ చేయాలని వాడిని సస్పెండ్ చేయాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ డిమాండ్ చేయడం జరిగింది .లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మండల కేంద్రంలో బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్ శారద అనే వార్డెన్ యొక్క కుమారుడు హాస్టల్ కి వెళ్లి విద్యార్థినులకు హరాస్మెంట్ చేయడం విద్యార్థినిలు ఇబ్బంది తట్టుకోలేక మీడియా ద్వారా వాళ్ళ సమస్యలను బయటకు తీసుకోవడం జరిగింది. ఇలాంటి ఇలాంటి వాడేను వెంటనే సస్పెండ్ చేసి అక్కడ ఉన్న విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది .ఈ సమస్యల పైన వెంటనే బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ సైదులు గారు స్పందించి వెంటనే వార్డును సస్పెండ్ చేసి అక్కడున్న విద్యార్థినులకు భరోసానివ్వాలని డిమాండ్ చేయడం జరిగింది .రాష్ట్రంలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా విద్యార్థులకు భరోసా ఇవ్వాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ నాయక్ డిమాండ్ చేయడం జరిగింది.

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయం

### చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయకం..

### అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:
కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఈ రోజు కలెక్టరేట్లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్ లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందుకు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,వెంకటరమణ,డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది. ఈ విజయానికి రక్తదాతలకు, మీడియా ప్రతినిధులకు, సహకరించినశ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎరువులు పురుగు మందులు విత్తనాల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ

### రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ హన్మాజీపేట గ్రామంలోని మహర్షి ఎరువులు పురుగు మందులు విత్తనాల విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న ఎరువులు పురుగు మందులు విత్తనాల వివరాలను ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం యూరియా అందుబాటులో ఉంచేలా చూడాలని స్టాక్ అయిపోయిన వెంటనే తెప్పించాలని సూచించారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు బుధవారం వేములవాడ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ధనలక్ష్మి మండల సమైక్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విత్తనాల దుకాణాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఇచ్చట వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘ నాయకురాలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు కలెక్టర్ ఆర్థిక సహాయం

### ఇద్దరు మహిళలకు రూ. 1,75,000 చెక్కులు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### కృతజ్ఞతలు తెలిపిన ఆయా కుటుంబాల సభ్యులు



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇద్దరు క్యాన్సర్ బాధిత మహిళలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న(లత) కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని వారు బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు విన్నవించారు దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ మహిళలకు ఆర్థిక సహాయం అందజేశారు కోనరావుపేట మండలం వట్టెంల పరిధిలోని అజ్మీరా తండాకు చెందిన అజ్మీరా కళకు రూ. లక్ష సహాయం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన నిరంక స్వప్న లత రూ. 75 వేల ఆర్థిక సహాయం చెక్కులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. తమ ఇబ్బందుల పై వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ఆయా మహిళల కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాఠశాలలు జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం

### విద్యా శాఖ మంత్రిని వెంటనే కేటాయించాలి

### పెండింగ్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ మల్లారపు ప్రశాంత్




నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ పాఠశాలలు ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతం అయ్యిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెల్లి కళ్యాణ్ మల్లారపు ప్రశాంత్ లు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలనీ ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకుని రావాలనీ ఖాళీగా ఉన్న టీచర్ ఎంఇఓ డిఇఓ మరియు లెక్చరర్స్ ప్రిన్సిపాల్ పోస్టులు భర్తీ చేయాలనీ అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల హాస్టల్స్ భవనాలుకు స్వంత భవనాలు నిర్మించాలి అని తెలిపారు.

# మహాలక్ష్మి పథకం విజయవంతం

# రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్లు ఉచిత ప్రయాణాలు

### తిప్పాపూర్ ఆర్టీసీ సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### వేములవాడ డిపో నుండి 1.55 కోట్ల మహిళా ప్రయాణికులు ప్రయాణం







నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
తెలంగాణ ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ప్రారంభించిన మహాలక్ష్మి పథకం అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంటోంది. 2023 డిసెంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఈ పథకాన్ని టీజీఎస్ఆర్టీసీ వీసీ అండ్ ఎండీ సజ్జనార్ పర్యవేక్షణలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. అయితే బుధవారం తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ నిర్వహించిన సంబరాల్లో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ప్రస్తుతం ఈ పథకం ఎక్స్‌ప్రెస్ బస్సులు మరియు పల్లెవెలుగు బస్సుల్లో అమలులో ఉంది. ప్రారంభించి ఇప్పటికి 20 నెలలు పూర్తి కావచ్చిన ఈ వ్యవధిలో వేములవాడ డిపో నుండి మాత్రమే సుమారు 1.55 కోట్ల మహిళా ప్రయాణికులు ప్రయోజనం పొందారు వీరి ప్రయాణాల ద్వారా మహిళలు రూ. 57.66 కోట్లు ఆదా చేసుకున్నారు రోజుకు సగటున 26,330 మంది మహిళలు వేములవాడ డిపో నుండే ప్రయాణిస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా సగటున 35 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగిస్తున్నారు ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదవగా వాటి ద్వారా మహిళలు మొత్తంగా రూ. 6,680 కోట్ల బస్ చార్జీలు ఆదా చేసుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పట్టణ సీఐ వీరప్రసాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు అండగా నిలబడుతాం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
18నెలుగా పెంచిన పెన్షన్ ఇవ్వక పోవడం బాధాకరం విషాదకరం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆగష్టు 5 న వికలాంగులు చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు కు మందకృష్ణ మాదిగ రాక.ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ అవయవలో పాలతో ఎలాంటి పనులు చేసుకోలేకున్నవారికి, కన్న తల్లిదండ్రులకు, తోడబుట్టిన వారికి, జీవిత భాగస్వాములైనవారికి,ఇటుకుటుంబంలో,అటు సమాజంలో వివక్షతకు గురి అవుతున్నవికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం బాధాకరం విషాదకరం అని తెలియజేస్తున్నాం.అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని పెన్షన్ దారుల అందరికీ అండగా నిలబడుతామని తెలియచేస్తున్నాం. ఆగష్టు 5 న కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని సదస్సు విజయవంతానికై జిల్లా లోని వికలాంగులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులుఆది మూలం సతీష్ కంతి పద్మారావు,రామగల్ల శివానందం మిద్దింటి పౌలు బూమి రాజు,నీరుడి నాగరాజు ఎండీఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం ప్రతినిధి సీఆర్కే :



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు చిలుకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు మంచి అలవాట్లు, సామాజిక అంశాలు, లక్ష్యం సాధించడం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత రెడ్డి, స్థానిక ఎస్సై సురేష్, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి వారితో కలిసి భోజనం చేశారు. సి ఐ రజిత రెడ్డి మాట్లాడుతూ బాలికలు దృఢ సంకల్పంతో ఉంటూ ఎలాంటి సమస్యలు వచ్చినా అధిగమించి క్రమశిక్షణతో చదువుకోవాలని, సమస్యలకు భయపడి భయాందోళనకు గురి కావద్దని కోరారు. మంచి స్నేహితులని ఏర్పాటు చేసుకోవాలని ఏ సమస్యలు ఉన్న స్నేహితులకు లేదా ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు తెలియజేసి సమస్యలని పరిష్కరించుకోవాలని కోరారు. వేధింపులకు సంబంధించి ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. బాలికల చదువు సమాజ అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని కుటుంబాన్ని నడిపించడంలో, సమాజాన్ని నడిపించడంలో చదువు చాలా కీలకమని తెలిపారు. మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని పాఠశాలకు, విద్యను నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు......

# పవన్ వాల్మీకి జన్మదిన సందర్భంగా శాలువాతో ఘన సన్మానం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
కాంగ్రెస్ పార్టీ యంగ్ డైనమిక్ లీడర్ గట్టు ఇప్పలపల్లి ముద్దుబిడ్డ యువ నాయకుడు పవన్ వాల్మీకి గారి జన్మదిన సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యువ నాయకుడు పవన్ వాల్మీకిని శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల వద్దకు చేరుస్తూ కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి శాయశక్తుల సోషల్ మీడియా తన చాకచక్యంతో ముందుకు తీసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పవన్ వాల్మీకి ఇలాంటిపుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బొల్లి బాల్రాం, నవీన్ గౌడ్,భరత్ వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మాస శివరాత్రి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతల ఆరాధన వంటి పూజా కార్యక్రమాలు అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేయడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడిన దృశ్యం కనిపించింది శివనామస్మరణతో మారుమోగిన ఆలయం ఆధ్యాత్మికతతో నిండి భక్తులను మంత్ర ముగ్ధులను చేసింది.రాజన్న ఆలయ ఈవో శ్రీమతి రాధా బాయి ఆలయ పూజర్లు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారానికి ధన్పాల్ సూర్యనారాయణకు ఆహ్వాన పత్రిక అందించిన నాయకులు




నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందరు:
ఆర్య వైశ్య పట్టణ సంఘము మరియు అనుబంధ సంస్థల ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే మొదటి ఆహ్వాన పత్రిక ఇచ్చిన వైశ్య నాయకులు .

# ఆత్మగౌరవం గౌరవ గర్జనను విజయవంతం చేద్దాం

### మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:
గాంధారి మండల బిఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఈ నెల 25 తేదీ శుక్రవారం నాడు లింగంపేట్ మండలం లో ఆత్మ గౌరవ గర్జన సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నారు.. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ఈ కార్యమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యగలరు విజ్ఞప్తి చేశారు.



# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**తాండూరు జూలై 23 :** ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను ఆసుపత్రి లో ప్రతి రూమ్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు.డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓపి ని తనిఖీ చేశారు. ఆసుపత్రి కి వచ్చిన పేషంట్ కు వివిధ పరీక్షల నిమిత్తం ప్రవేట్ ల్యాబ్ కి పంపించ రాదని, ఆదేశించారు. మందుల రూమును పరిశీలించి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు.



ఆసుపత్రి లో పై భాగం కురవకుండా తగిన ఏర్పాట్లు చేయాలనీ, అక్కడక్కడ ఉన్న చిన్న చిన్న మైనర్ రిపేర్ పనులను చేయించాలని పంచాయతీ రాజ్ ఇ ఇ ఉమేష్ కుమార్ కు ఆదేశించించారు.
అనంతరం మాత, శిశు ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. వివిధ విభాగా ల కు సంబందించిన గదులను పరిశీలించారు. రోజుకు ఎంత మంది గర్భిణీ స్త్రీ లు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తున్నారా, సరిపోను మందులు అందుబాటులో ఉన్నాయా, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని,ఆసుపత్రి పై భాగం ల్లో వర్షపు నీరు నిలువ కుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు



ఆదేశించారు. తదనంతరం కొడంగల్ మెడికల్ కళాశాల కు సంబంధించి నూతన భవననిర్మాణ పనులను పరిశీలించారు. అన్ని మౌలిక సౌకర్యాలతో కళాశాల నిర్మాణ పనులను పూర్తి చేయాలనీ సంబంధిత అధికారుల కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత ,తహసీల్దార్ తార సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, ఇ ఇ ఉమేష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నవాబ్ పేట్ మండల ప్రధాన కార్యదర్శిగా పత్తేపురం ప్రభాకర్ రెడ్డి ఎన్నిక

### పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తాను

### వచ్చే స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో జెండా వెగరుడు ఖాయం



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
నవాబుపేట్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ. నూతనంగా ప్రకటించిన బిజెపి నవాబుపేట మండల పూర్తిస్థాయి కమిటీలో నన్ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ కు మండల అధ్యక్షులు మిత్రుడు చంద్రకాంత్ కు అలాగే జిల్లా మండల ఎన్నికల అధికారులకు, దీనికిగాను నాకు సహకరించిన పార్టీ పెద్దలకు, నన్ను అభిమానించే నా సోదరులకు ప్రతి ఒక్క రికి కృతజ్ఞతలు తెలియజేసారు పార్టీ ఇచ్చిన కార్యక్ర మాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజాసమల సమస్యల పైన మరియు స్థానిక సమస్యల పరిష్కారానికై పోరా డుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని, రాబోవు స్థానిక ఎన్నికలలో మండలంలో ప్రతిచోట బిజెపి అభ్యర్థి పోటీ చేసేలా పోటీ చేసిన ప్రతి అభ్యర్థి విజయం సాధించేలా సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు, తనతోపాటు తదితర బాధ్యతలలో నియమితులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

# పోలీస్ స్టేషన్‌లోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి



**హయత్ నగర్ నీలగిరి వార్త :**
రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోన్ డీసీపీ పర్యవేక్షణ లో రానున్న బోనాల పండుగ సందర్భంగా బుధవారం హయత్నగర్ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్స్ కి కౌన్సిలింగ్ ఇచ్చిన వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి హయత్నగర్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్, డిఐ సంతోష్ కుమార్. లు ఉన్నారు.

# కొట్నపల్లి క్వారీ పై తూతుమంత్రంగా నోటీసులు

### గిరిజన ప్రజలకు నష్టం కలిగించే క్వారీ నీ శాశ్వతంగా నిలిపివేయాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొండబాబు

**అల్లూరి జిల్లా హుకుంపేట నీలగిరి వార్త ప్రతినిధి**
అల్లూరి జిల్లా కొట్నపల్లి క్వారీ వలన 10 గ్రామాల గిరిజన ప్రజలకు తీవ్రం నష్టం వస్తుందని ప్రజలు గత ఏడాది నుండి ఆందోళన చేస్తున్నారు, పత్రికలలో ఎన్నో కథనాలు ప్రచురించిన తర్వాత రెవిన్యూ అధికారులు తూతూ మంత్రంగా తాత్కాలిక నిలుపుదల చేస్తున్నట్టు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు ఆరోపించారు. క్వారీ శాశ్వ తంగా మూసివేయాలి,క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే గుర్తించి క్వారీ బాధిత గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇప్పించాలని కొండబాబు అన్నారు. ఎగ్రిమెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి,ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితు లపైనా, వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలియా జేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసు లను ఎత్తివేయాలి,కష్టం విలువ తెలియని సులువుగా సంపా దనకు (ఈజీమనీ) కి అలవాటుపడిన పాలకులు ,అధికా రులు, కొందరి వల్లనే ఈ క్వారీ కొనసాగుతుందనీ వాస్తవా నికి క్వారీ కాలపరిమితి ఎపుడో ముగిసిందని నీరు,వాయు కాలుష్యం అయ్యిందని, గిరిజన రైతులు పండించిన వివిధ వాణిజ్య పంటల నష్టం విపరీతంగా జరుగుతుం





దని,వ్యక్తిగత ఆస్తులు నష్టం జరిగిందని.ఇంకా ఆరోగ్య సంబంధిత సమ స్యల కూడా తలెత్తుతుం దనీ ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తా త్కాలికంగా క్వారీ నిలిపి వేస్తున్నట్టు తూతూ మం త్రంగా నోటీసులు జారీ చేయడం, సరికాదని కొన్ని రోజులు తరువాత క్వారీ నీ యధావిధిగా కొనసాగిస్తారని ఇలాంటి డ్రామాల్ని చాలా చూశామని విమర్శించారు.పాలకులు ,అధికారులు అండతో క్వారీ ఇప్పుడు దాకా తప్పుడు అనుమతులతో కొన సాగించారని ఇప్పటికైనా గిరిజన ప్రజలకు విముక్తి కోసం శాశ్వతంగా నిలిపివేయాలనీ లేదంటే రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేస్తామని బీజేవైఎంజిల్లాఅధ్యక్షులుగెమ్మెలికొండబాబు హెచ్చరించారు.

# మద్దిరాల అమ్మాయికి అరుదైన అవకాశం



**మద్దిరాల నీలగిరి వార్త జూలై 24**
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల అమ్మాయికి అరుదైన అవకాశం దక్కినది మండల కేంద్రం మద్దిరాల గ్రామానికి చెందిన కొమ్ము సంజీవ తల్లి సరితల కుమార్తెకు బుధవారం కాంస్య పథకాలు అందించారు ఈ నెల16 నుండి 20 వ తేదీ వరకు బల్బీర్ సింగ్ జునేజా ఇండోర్ స్టేడియం రాయపూర్ చత్తీస్గడ్ రాష్ట్రంలో నిర్వహించిన సీనియర్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాల వరంగల్ నుండి నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు 45 కిక్ లైట్ విభాగంలో కొమ్ము భవ్య శ్రీ పథకాలు సాధించారని అనుమకొండ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిరిగిరి తిరుపతి తెలిపారు పథకాలు సాధించిన విద్యార్థులను తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు జనరల్ సెక్రెటరీ యం.మహిపాల్కోశాధికారిశ్రీనివాసులు అభినందించారు.

# అప్పలరాజుపురంలో ప్రత్యేక పారిశుద్ధ్యం



**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**
జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పది రోజుల్లో పారిశుధ్యం మెరు గు కార్యక్రమంలో భాగంగా మండలంలోని అప్పలరాజు పురంలో పంచేది కార్యదర్శి వీర్రాజు ఆధ్వర్యంలో పారిశుధ్య కా ర్యక్రమం నిర్వహించారు.జిల్లా అధికారులు ఆదేశాల మేరకు మం డల అధికా రుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు గత రెండు రోజులుగా ప్రత్యేక పారిశుధ్యం పనులు చేపట్టారు. దీనిలో భాగంగ గ్రామంలోని అన్ని వీధుల్లో ఉన్న కాలువుల యందు గల సిల్ట్ ను పంచాయతీ కార్యదర్శి దగ్గర ఉండి శుభ్రం చేయిస్తున్నారు. ఖాళీ స్థలంలో గల తుప్పలను తొలగించడం చెత్తకుప్పలను తొలగించడం తోపాటు దోమల నివారణకు చర్యలు చేపట్టారు.

# పంచాయితి అవినీతిపై తక్షణమే విచారణ చేపట్టాలి

### సిపిఐ డిమాండ్

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**
చోడవరం మేజర్ పంచాయతీలో అధికారులు, పంచాయితీ పాలకవర్గం, రాజకీయ నేతలు జరుపుతున్న అవినీతిపై తక్షణమే సి.బి.సి.ఐ.డి.చే విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యుడు, ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశమైన కార్మిక కర్షక నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో సుమారు అరకోటి రూపాయులు పైగా అవినీతి జరిగిందని గతంలో పంచాయతీ అధికారికి తెలియజేయగా, తూతుమంత్రంగా ఆడిట్ నిర్వహించి, బిల్లు కలెక్టరు ను ట్రాన్స్ఫర్ చేసి చేతులు దులుపుకున్నారు అన్నారు. కానీ పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని పక్కదోవ పట్టించిన అధికారుల పై చర్యలు చేపట్టాలని, స్వాహా చేసిన సొమ్ము రికవరీ చేయాలని ... గతంలో పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినను, నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో పంచాయతీ కార్యదర్శి నారాయణ రావు ఇంటి పన్నులు, తాగునీటి కొళాయిలు, గ్రౌండ్ టాక్స్ రూపంలో లక్షల్లో అవినీతి చేసి, పంచాయతీకి రావలసిన ఆదాయాన్ని పక్కదోవ పట్టించి, వారి జేబులు నింపుకున్నారు అంటున్నారు. గ్రౌండ్ టాక్స్ రూపంలో సుమారు 60 లక్షల రూపాయలు పంచాయతీకి రావాల్సి ఉండగా, ఐదు లక్షల రూపాయల వసూలు చేసి మిగిలిన మాఫీ చేసామని అన్నారు. ఇల్లు నిర్మాణం చేస్తే ప్లాను మంజూరు చేయడానికి 50,000 నుండి లక్ష రూపాయలు వరకు వసూలు చేసేవారని, ఇంటి పన్నులు వెయ్యడానికి వేల రూపాయలు చేతులు మారాయని,... వాటిని అధికారులు జేబు నింపిపుకున్నారనే



ఆరోపణలు ఉన్నాయిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ)పార్టీ తరపున పలుమార్లు ఉన్నతాధికారులకు తెలియజేసినను, ఎందుకు మౌనంగా ఉంటున్నారు కాని ప్రశ్నించారు. పంచాయతీకి ఆదాయం లేక రోడ్లు పైన మురుగునీరు ప్రవహిస్తూ ఉంటే ఏమీ చేయలేని పరిస్థితి వుందని, పారుశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ... కనీసం బ్లీచింగ్, ఫినాయిల్ కొనలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు స్పందించి, చోడవరం పంచాయతీ అధికారులు పై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించి, అవినీతికి పాల్పడన అధికారుల, అనధికారులు, బిల్లు కలెక్టర్ ల పైన చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) డిమాండ్ చేస్తుందన్నారు.

# 25న కోనాం జలశాయ నీటి విడుదల: ఏఈ దొర



**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**
ఈనెల 25 న శుక్రవారం ఉదయం 10 కి కోనాం జలాశయం నీటి విడుదల చేస్తున్నట్లు ఇన్చార్జి ఏఈ నారాయణ దొర తెలిపారు. జలాసాయ ఆయకట్టు భూములకు హైలెవల్ స్లూయిస్ ద్వారా నీటి విడుదలకు కమిటీ నిర్ణయించిందన్నారు. జలాశయ చైర్మన్ అధ్యక్షతన మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా నీటి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.

# బి జె పి జిల్లా ఉపాధ్యక్షునీగా కందర్ప రమణ మూర్తి



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**
భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా కందర్ప రమణ మూర్తి నియమితులయ్యారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడిగా, బిజెపి పార్టీ సభ్యునిగా పార్టీలో అనేక పదవులు చేపట్టి, పార్టీలో అందరివాడిగా, పార్టీకి అనేక రకాలుగా సేవలందిస్తూ ప్రస్తుతం చోడవరం అసెంబ్లీ బీజేపీ ఇంచార్జిగా వున్న కందర్ప రమణమూర్తిని జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి బాధ్యతను అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీన్ మాధవ్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, స్థానిక ఎం.పీ సిఎం రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నాపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తూ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# ఖండేపల్లిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**
మండలంలోని ఖండేపల్లి గ్రామంలో బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, ఐ విజన్ కంటి పరిక్షా కేంద్రం చోడవరం ఖండిపల్లి గ్రామ పెద్దలు వారి ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 65 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 25 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారికి కంటి మందులు పంపిణీ చేశారు. కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 1, కంటి నీటి కాసుల చికిత్స కోసం 1, కంటి రెప్పల చికిత్స కోసం 1, చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా స్పెషలిస్టులు, (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి రిఫెర్ చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పారుపల్లి ఉమా మహేశ్వరరావు ,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ అధికారి దుర్గా భవాని, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ అమృత వర్షిణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మినుములూరుల వైద్య కేంద్రంలో వైద్యం దయానియం!!?

### ఆరోగ్య కేంద్రం పరిధిలో అరకొరక వ్యాక్సిన్...?

### 10 గంటల నుంచి 1గంటకే ముగింపు

### వ్యాక్సినేషన్ రోజే సమావేశం నిర్వహించిన వైద్యఅధికారి!

### నిబంధనల ప్రకారం వాక్సినేషన్ రోజు సమావేశం నిర్వహించరాదు!

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**
కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకునీ గర్భిణీ స్త్రీలకు, చిన్నారులు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండేందుకు గాను వారంలో బుధవారం, శనివారం సబ్ - సెంటర్స్‌లో లేదా అంగన్వాడీ కేంద్రాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన వ్యాక్సిన్ మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అరకొరగానే చేస్తున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 23 న బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ - సెంటర్స్ లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు మాత్రమే చేశారు. వాస్తవానికి వ్యాక్సిన్ సాయంత్రం 4 గంటల వరకు చేయాలి అదేమీ కాదని ముందుగానే దుకాణం సర్దేసిన పరిస్థితి నెలకొంది. మరో విషయం ఏమిటంటే వ్యాక్సిన్ రోజు ముందుగానే దుకాణం సర్దేసిన 2 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ రీటాన్ చేయడం విలేకర్ల కంట పడింది. ఇదేంటి 4 గంటల వరకు చేయాల్సిన వ్యాక్సిన్ 2 గంటలకే తీసుకొస్తున్నారని అడిగితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ మీటింగ్ ఉందని చెప్తూ లోపలికి పారిపోయిన పరిస్థితి కనిపించింది. ప్రజా వైద్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ ప్రజలకు వ్యాధులు సోకకుండా రోగాల నివారణకు ముందస్తు టీకాలు వేసేందుకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టింది. వ్యాక్సినేషన్ రోజు సిబ్బంది ఉదయం 9 నుండి 4 గంటల వరకు వ్యాక్సినేషన్ వేసిన అనంతరం ఎవరికైనా రియాక్షన్ వచ్చిందా లేదా చూసుకొని అనంతరం సదరు రిపోర్టులను మందులను పిహెచ్సికి అందజేస్తారు. వ్యాక్సినేషన్ రోజు ఎట్టి పరిస్థితుల్లో సమావేశాలు నిర్వహించరాదని నిబంధనలు చెబుతున్నాయి. కానీ నిబంధనల పక్కనబెట్టి ప్రజా ఆరోగ్యాన్ని విస్మరించి స్టాఫ్ మీటింగ్ అంటూ వైద్యాధికారి నిర్వహించడం దానికి జిల్లా వైద్యాధికారి మద్దతు పలకడం చూస్తుంటే మన్యంలో వైద్యం పై అధికారులు సిబ్బంది ఏ విధంగా బాధ్యత వహిస్తున్నారో ఇట్టే తేటతెల్లమవుతుంది. స్టాఫ్ మీటింగ్ కోసం చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు వేయాల్సిన వ్యాక్సిన్ సజావుగా వేయకుండా గాలికి వదలేయవచ్చా? అనేది అంత చిక్కని ప్రశ్న...? గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగ చేస్తున్న సమయం ఉదయాన్నే అందరికీ సాధ్యం కాదు. ఇది తెలిసి కూడా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం కొసమెరుపు. వారం పాటి మిగతా రోజులు కాదని బుధవారం వ్యాక్సిన్ రోజు సమావేశాలు పెట్టుకోవచ్చా...? వ్యాక్సిన్ తీసుకున్న గర్భిణీ స్త్రీలు కావచ్చు, చిన్నారులు కావచ్చు అబ్జర్ వేశాన్లో ఉండాలి. పొర పాటున వైద్య సిబ్బంది ముందుగానే వెళ్ళిపోతున్న సందర్భంలో జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు...? గతంలో అనేక చోట్ల వ్యాక్సిన్ వికటించి చిన్నారులు మృతి చెందిన పరిస్థితి లేక పోలేదు. ఇంత నిర్లక్ష్యంగా ఉండడం, వ్యాక్సిన్ రోజు స్టాఫ్



మీటింగ్ ఉందని చెప్పి వెనక్కి రప్పించిన వారి పై చర్యలు తీసుకుంటారో...? లేదో వేచిఉండాల్సి ఉంది.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరణ :**
ఇదే అంశం పై అల్లూరి జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడునీ వివరణ కోరగా... ముందుగానే (2గంటలకు) వ్యాక్సిన్ ముగిస్తే తప్పేముందని, వేసిన వ్యాక్సిన్ వల్ల ఎవరికి ఏమైనా జరిగిందా..? బుధవారం స్టాఫ్ మీటింగ్ పెట్టకూడదని రూల్ ఏమైనా ఉందా...? సిబ్బంది ఇష్టం అని వివరణ ఇవ్వడం చూస్తే బాధ్యత కలిగిన అధికారి నిబంధనలకు విరుద్ధంగా సమావేశం నిర్వహించిన ఎలా సమర్థిస్తున్నారో అంత చిక్కడం లేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కూడా సిబ్బంది తప్పులను వెనకేసి వస్తున్నారంటే వైద్య ఆరోగ్య శాఖ వ్యవస్థ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారో ఈ సంఘటన అర్థం పడుతుంది.

# తడి చెత్త పొడి చెత్త పై కళాశాల విద్యార్థినిలకు అవగాహన



దేవరకొండ నీలగిరి వార్త

పురపాలక సంఘం దేవరకొండ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త పై దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ ఒక మార్పు - అభివృద్ధికి మలుపు 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త నీ వేరు చేసి మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల నుండి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు వీధి కుక్కల ప్రవర్తన వాటి నుంచి తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 25 లో భాగంగా మన దేవరకొండ పట్టణానికి ఉమ్మడి నల్గొండలో ప్రథమ (ఉత్తమ) ర్యాంకు రావడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఉన్న 143 మున్సిపాలిటీలలో మన దేవరకొండ మున్సిపాలిటీకి 21వ ర్యాంకు రావడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్రు నాయక్, మున్సిపల్ స్టాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద నీటి సమస్యకి అధికారులతో సమీక్ష

### సమీక్ష నిర్వహించిన మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి.



నీలగిరి వార్త,హుజూర్ నగర్

తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఎస్ పి కెనాల్ ఆధునీకరణ పనులతో వరద నీటి సమస్యకి త్వరలోనే శాశ్వత పరిష్కారం చేయబోతున్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డ్ ఎన్జీవోస్ కాలనీ ఆనుకొని ఉన్న ఎన్ ఎస్ పి కెనాల్ నుండి వచ్చే వరద నీటి ఊటని నివారించేలా తాత్కాలిక చర్యలు తీసుకున్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మూడో వార్డ్ ఎన్జీవోస్ కాలనీకి అనుకొని ఉన్న ఎన్ ఎస్ పి కెనాల్ లింగగిరి మేజర్ నుండి నీటి ఊట వరద నీరు రాకుండా మున్సిపల్,ఇరిగేషన్ అధికారులతో కలిసి తాత్కాలిక చర్యలు తీసుకోవడం జరిగిందని,రాబోయే సంవత్సర కాలంలోనే మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో శాశ్వత పరిష్కార దిశగా పనులు మొదలు పెట్టబోతున్నామని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి తెలిపారు.

# నూతన వరి కలుపు మందు ఆవిష్కరణ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

రైతు సోదరులు ఇండోపిల్ వారి నూతన వరి కలుపు మందులను వాడి అధిక దిగుబడులను సాధించాలని డివిజనల్ ఇంచార్జ్ విద్యాసాగర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ బ్లాంకెట్ హాల్ లో మిర్యాలగూడ ఇంచార్జ్ జె నవీన్ ఆధ్వర్యంలో వందమంది డీలర్లకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు ఓస్టా, ఆఫ్ సెట్ వరి నాటిన మూడు రోజులు లోపల ఉపయోగించిన యెడల కలుపులను మొలకెత్తనీయకుండా చేసి రైతులకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. కలుపు మొలిచిన తర్వాత కూడా కాంట్రియో, క్యాలం, క్యాలంప్లస్, మందులను వాడినట్లయితే అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఓస్టా ఉత్పాదన దేశీయంగా ప్రవేశపెట్టిన బహుళ జాతి క్రిమిసంహారక మందుల మొదటి కంపెనీ ఇండోఫీల్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ గురువా రెడ్డి, శ్రీకాంత్, రీజినల్ ఇంచార్జ్ సంతోష్, శ్రీనివాస్ నాయుడు, శ్రీనివాస్, నవీన్ ఫార్మ్ హనంగ్ నుండి జమేచున్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆషాడ మాసం గోరింటాకు



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆషాడ మాసం గోరింటాకు సంబరాలు అంబరాన్ని అంటాయి . బుధవారం దేవాలయంలో గౌరీ మాతకు పూజలు నిర్వహించి మహిళలు సేకరించిన గోరింటాకును రోట్లో దంచిన మహిళలు గౌరమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికి ఒకరు గోరింటాకును పెట్టుకున్నారు. ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకును పెట్టుకోవడం ద్వారా శారీరక రుగ్మతలు రాకుండా ఉంటాయని అనాదిగా కొనసాగుతున్న సాంప్రదాయమని వారు తెలిపారు. పెళ్లి కానీ యువతులు గోరింటాకును పెట్టుకొని, ఎర్రగా పండితే యోగ్యమైన భర్త లభిస్తాడని నానుడు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంది మహిళలు గోరింటాకులను పెట్టుకొని భక్తి శ్రద్ధలతో భగవన్నామ స్మరణతో గోరింటాకు సంబరాలను నిర్వహించారు.

# సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం






### లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

లయన్స్ క్లబ్ సభ్యులు అందిస్తున్న సహకారంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రాబోయే 2025-26 సంవత్సరంలో కూడా సభ్యులు ఇదేవిధంగా తమ సహకారాన్ని ఎల్లప్పుడూ అందజేయాలని లయన్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అన్నారు. లయన్స్ సర్వీస్ సెంటర్ నందు ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సూర్యాపేట సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంవత్సరం సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన జూలై నెల 24 తేదీన చందన కాలేజీలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డులు పొందిన గుడిపూడి వెంకటేశ్వరరావు, నూకల వెంకట రెడ్డి, పటేల్ నరసింహ రెడ్డి, కొండపల్లి లక్ష్మారెడ్డి, కొండ సతీష్, బండారు రాజా, మీలా వంశీ,వెంపటి శబరినాథ్,గండూరి కృపాకలను శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు సభ్యులు మీలా మహదేవ్, అడ్వకేట్ శశిధర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల రాజేంద్రప్రసాద్, చీకుల్ల కృష్ణ, పోలబోయిన నరసయ్య యాదవ్, కక్కిరేణి చంద్రశేఖర్, మనసాని నాగేశ్వరరావు, తోట శ్యాం ప్రసాద్, కొత్త మల్లిఖార్జున్, బెజగం ఫణి, యాదా కిరణ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు వ్యాధి నిరోధక మందులు పంపిణీ

### కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్





నీలగిరి వార్త,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం చింతలపాలెం మండల కేంద్రంలో బుధవారం హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ పాల్గొని పశువులకు వ్యాధి నిరోధక టీకాలు,బలవర్ధక మందులు పంపిణి చేశారు.కార్యక్రమంలో హుజూర్ నగర్ ఏరియా వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ సంతోష్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదిరెడ్డి,సూపర్ వైజర్ ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంద్రారెడ్డి, హుజూర్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యరగాని గోపి,చింతలపాలెం గ్రామ నాయకులు,రైతులు పశువుల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ్ సైన్యం తెలంగాణ లోగో ఆవిష్కరణ

### ఆవిష్కరణ చేసిన మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి




నీలగిరి వార్త,హుజూర్ నగర్

బుధవారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా'ఉత్తమ్ సైన్యం తెలంగాణ' సోషల్ మీడియా లోగోను వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రతి పౌరునికీ అందించాలనే లక్ష్యంతో సోషల్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలను ఉత్తమ్ సైన్యం తెలంగాణలో బలంగా నడిపిస్తోంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రజల మధ్యకు చేరేలా ఈ వేదిక పనిచేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీ పీ సీ సీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు,ఉత్తమ్ సైన్యం తెలంగాణ వ్యవస్థాపకులు ఈడ్పుగంటి మోహన్,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి,3వ,వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి శివ,పద్మశాలి సంఘం కోశాధికారి నామని చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నజీర్ అహ్మద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాలను అణచివేస్తున్న బిజెపి విధానాలను ప్రతిఘటించాలి




### 11 ఏండ్ల పాలనలో పార్లమెంటులో దళితుల గురించి మాట్లాడని బిజెపి ప్రభుత్వం...

నీలగిరి వార్త, సూర్యాపేట:-

దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం సామాజిక ఉద్యమాలను అణచివేస్తుందని, 11 ఏళ్ల పరిపాలనలో ఈనాడు పార్లమెంటులో దళితుల గురించి చర్చ చేయలేదని అలాంటి మనువాద బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అందరిని సంఘటితపరిచి ఉద్యమాలు ఉధృతం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్టార్ బాంకెట్ హాల్లో జరుగుతున్న కెవిపిఎస్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు రెండో రోజు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేశంలోని కార్మికులు పరిషత్తులు సంపాదన సృష్టిస్తే ఆ సంపదను మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు పెట్టుబడిదారులకు కట్టబెడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా దళితుల సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేడు దళితులను సామాజికంగా అణిచివేసే కుట్రలు జరుగుతున్నాయని,,ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోతున్నాయని కేంద్రంలోని బిజెపి ఆర్ఎస్ఎస్ ఆర్ఎస్ఎస్ లు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆయన అన్నారు. నేడు సమాజంలో దళితులు భూమి లేకుండా జీవిస్తున్నారని వారికి ఉపాధి లేదని ఉద్యోగాలు లేవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లేకపోవడం మూలంగా దళితులు ఉద్యోగాలు పొందలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు విద్యా వైద్యం పేద ప్రజలకు అందడం లేదని దళితులు విద్యకు దూరమవుతున్నారని వైద్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వరంగంలో ఉద్యోగాల కల్పన చేయడం లేదని ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 50 రోజులు కూడా పని దినాలు కల్పించడం లేదని అన్నారు. నేడు ప్రభుత్వం కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తూ నెలకు 10,000 కంటే ఎక్కువ వేతనం ఇవ్వడం లేదని కనీస వేతనం 26,000 డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. నేడు భూమి అంతా అగ్ర వర్ణాలు భూస్వాముల చేతిలో ఉందని పేదలకు ఇప్పటికి 50 శాతం మంది భూమిలేదని అటువంటి వారికి భూమి ఇవ్వాలని, అప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కులం పేరుతో మతం పేరుతో దేశంలో బిజెపి విభజన చేస్తుందని వర్గ పోరాటాన్ని అణచివేస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని ఆయన అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ చేస్తున్న మతోన్మాద కుట్రలకు వ్యతిరేకంగా కేవీపిఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం లేదన్నారు. రాబోయే ఆగస్టు సెప్టెంబర్ మాసంలో కెవిపిఎస్ ప్రతి గ్రామంలో కూడా దళితవాడలో గిరిజన వాడలు బస్తీలలో పర్యటించి దళితులకు జరుగుతున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ఉద్యమం చేయాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాగ్దానాలు అమలు చేయని రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకోవడానికి పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే కాలమంతా పోరాటాలు చేయాలని, పోరాడితే తప్ప మనం సాధించలేమని ఎంతకైనా సరే తెగించి కొట్లాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో ఉదయం భారత సమాజ పరిణామ క్రమ సబ్జెక్టుపై ఎడ్యుకేషన్ కమిటీ రాష్ట్ర నాయకులు బండారు రమేష్ క్లాస్ బోధించారు సాయంత్రం ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మతం మతోన్మాదం ప్రతిఘటన పద్ధతులు సబ్జెక్టు పై క్లాసు బోధించారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పాలడుగు నాగార్జున, నందిపాటి మనోహర్, సురేష్ కుమార్ ,ప్రకాష్ కారత్, బోట్ల శేఖర్ ,మంద సంపత్, ఏపీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, జిల్లా ఆఫీస్ బేరర్స్ టేకుల సుధాకర్, దేవరకొండ యాదగిరి, దుర్గారావు పిండిగ నాగమణి ఇరుగు రమణ,వెంకటరమణ, నందిపాటి సైదులు, ప్రజా సంఘాల నాయకులు పోలిశెట్టి యాదగిరి రావు, వేల్పుల వెంకన్న,, జే నరసింహారావు,వీరబోయిన రవి, వల్లపుదాసు సాయికుమార్, మనోజ్ పాల్గొన్నారు.

# మిరియం చిల్డ్రన్స్ హోమ్‌ని సందర్శించిన దామరచర్ల సిడిపిఓ చంద్రకళ



నీలగిరి వార్త / జులై 23/ నల్గొండ జిల్లా ప్రతినిధి/ శంకర్

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం శెట్టిపాలెం పరిధిలో మిరియం చిల్డ్రన్స్ హెూం నీ సిడిపిఓ చంద్రకళ , విజిట్ చేయడం జరిగింది .అక్కడ పిల్లలను అన్ని వివరములు అడిగి తెలుసుకున్నారు కిచెన్ ఏరియా రూమ్స్ అన్ని చెక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో , డిసిపియు లీగల్ ఆఫీసర్ వెంకన్న, రమణి ,సూపర్వైజర్ పరిమి రజిని, హెూమ్ మేనేజర్ సరోజినీ పాల్గొన్నారు.

# బొడ్డుపల్లి సుశీల ఆశా వర్కర్ మృతి బాధాకరం

దేవరకొండ నీలగిరి వార్త



బొడ్డుపల్లి పీహెచ్సీ పరిధిలోని పడమటపల్లి సబ్ సెంటర్లో ఆశ వర్కర్ గా పని చేస్తున్న బొడ్డుపల్లి సుశీల బుధవారం అకస్మాత్తుగా మృతి చెందింది. ఈ సందర్భంగా బొడ్డుపల్లి పిహెచ్సి ఆశా వర్కర్లు బొడ్డుపల్లి సుశీల భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తుందని ప్రభుత్వం మరణించిన కుటుంబాలకు ఎలాంటి బెనిఫిట్స్ ఇవ్వడంలేదని ఇలాంటి సంఘటనలు పునరావతమవుతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి మరణించిన కుటుంబాలకు తగు న్యాయం చేయాలని వారు తెలిపారు. సుశీల కుటుంబంలోని ఒకరికి ఆమె ఉద్యోగాన్ని అదేవిధంగా ఆమెపై ఆధారపడి ఉన్న కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హుజూర్ నగర్ పట్టణ అభివృద్ధిలో మరో కిల్కితురాయి

### హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు.

నీలగిరి వార్త,హుజూర్ నగర్



ప్రతినిత్యం అభివృద్ధి కోసం పరితపిస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో చేదోడు వాదోడుగా ఉండాలని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు ఒక ప్రకటనలో కోరారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు ప్రకటన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో హుజూర్ నగర్ నియోజకవర్గానికి వ్యవసాయ కళాశాల మంజూరు చేసిందని,పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న డి బి ఆర్ పాఠశాల వద్ద ఉన్న 1041 సర్వే నెంబర్ లోని భూములు వ్యవసాయ కళాశాలకు అనువుగా ఉన్నాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినందున 1041 సర్వే నెంబర్ల భూములలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలు ఉన్నందున 1041 సర్వే నెంబర్ లోని లావని పట్టా ఉన్నవారందరూ ప్రభుత్వానికి సహకరించి వ్యవసాయ కళాశాల నిర్మాణానికి రైతులందరూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని తన్నీరు మల్లిఖార్జున్ రావు విజ్ఞప్తి చేశారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ





నాంపల్లి నీలగిరి వార్త జూలై 23:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది బుధవారం మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నూతన దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డుల లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పివిఎస్ రామకృష్ణ శర్మ తాసిల్దార్ జి దేవాసింగ్ డిప్యూటీ తాసిల్దార్ డి వెంకన్న పి ఎస్ సి ఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూల వెంకటయ్య ఏరెడ్ల రఘుపతి రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి నేతల కొండలు సంగేపు గణేష్ పా నగంటి వెంకటయ్య మాల్ ఎంసి డైరెక్టర్ పూల యాదగిరి సంజీవ రెడ్డి చంద్రారెడ్డి వివిధ గ్రామాల డీలర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 12కోట్లతో అభివృద్ధి సంక్షేమం అందించాం

**దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**



ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారేలా పంచాయతీనుండి బదిలీపై వెళ్తున్న సచివాలయం సిబ్బందిని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న సిబ్బందిని వీడ్కోలు పలుకుతూ నూతనంగా వచ్చే సిబ్బందిని స్వాగతం పలికే కార్యక్రమం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు కావాల్సిన పనులన్నీ తీరుస్తూ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో దారెలా పంచాయతీ పరిధిలో సుమారుగా 12 కోట్ల రూపాయల పనులు జరిగాయని సచివాలయం సిబ్బంది చేసిన సేవలు మారావ లేనిదేను ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ఇచ్చే అభివృద్ధి సంక్షేమ ఫలులు అందిస్తూన్నామని ఈ సందర్భంగా దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి ఘనంగా సన్మానించాడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జాన, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, టీడీపి నాయకులు చవిటియ గోపాలం, వైస్ సర్పంచ్ నాగేష్, చవిటియ గోపాలం చవిటియ సూరిబాబు, సమిరెడ్డి ఆనందరావు, గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం పోచవరం, రాగోలపల్లి, తుపాకులగూడెం గ్రామాల్లో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి పోచవరం, రాగోలపల్లి, తుపాకుల గూడెం గ్రామాలలో ప్రజలను కలిసికూటమి ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించి త్వరలో చేయబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి కరపత్రం అందజేసి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు .దిసభ్య కమిటీ సభ్యుల కంఠ మణి రామకృష్ణ, రాగోలపల్లి సొసైటి అధ్యక్షులు అనపర్తి ప్రసాద్, మండ గోవిందు అనపర్తి సుబ్రమణ్యం చలపతి శివరామకృష్ణ, నీరుకొండ రమేష్, వెలగల వెంకటేష్, స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాది : హెచ్ఎం రామకృష్ణ



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే పునాదులు అని మండలంలోని తురువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ అన్నారు. తురువోలు హైస్కూల్ లో ఇటీవల బదిలీల్లో వెళ్ళిన ఉపాధ్యాయులకు వీడ్కోలు అభినందనసభ, పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులకు ఆహ్వాన సత్కార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా మెరుగైన సర్వీసును అందించి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు పై స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ను కలిసిన ఎమ్మెల్యేలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్ టూరిజం ప్లాజా లోని తెలంగాణ స్పోర్ట్స్ అండ్ యూత్ సర్వీసెస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ ని వారి కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో ఎమ్మెల్యలు నాయిని రాజేందర్ రెడ్డి , కేఆర్. నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాల అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు చర్చించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు అవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉనికిచర్ల వద్ద జాతీయ రహదారి 163కి అనుకొని ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ స్థలంలో స్పోర్ట్స్ పాఠశాల ఏర్పాటుకు స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి మద్దతుతో ఆగస్టు 15న స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేందుకు తాత్కాలిక భవనాన్ని, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. కావున స్పోర్ట్స్ పాఠశాలను ప్రారంభించేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జెయేష్ రంజన్ స్పోర్ట్స్ పాఠశాలను ఆగస్టు 15న ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

**ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మహిళలకు అసలైన గౌరవం.**

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ కొండ సురేఖ.**

**వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్లో ఘనంగా మహాలక్ష్మి సంబరాల్లో పాల్గొన్న మంత్రి**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారత చేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి శ్రీమతి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మితో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘాలకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో అందజేయ నున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయిం చుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు.

ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వావలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలనికోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**



హనుమకొండ నీలగిరి వార్త.

బుధవారం హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమకొండ భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఆయా విభాగాలను సందర్శించి అధికారులు సిబ్బందిని గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి మాడ్యూల్ ఫైళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా రోజువారీగా సాగుతున్న భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇతర అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులలో సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని తాజాగా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు

**ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లలో భోజన నాణ్యతపై**

**పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో జూలై -23:

ఖమ్మం జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ లలో నాణ్యమైన ఆహారాన్ని తాజాగా విద్యార్థులకు అందేలా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ సంక్షేమ శాఖలచే 122 రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సుమారు 13 వేల 876 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉచిత విద్యతో పాటు వసతి పొందుతున్నారని కలెక్టర్ అన్నారు. ఇందులో బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ, ఎస్సి సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో రెసిడెన్షియల్ పాఠశాలలు/కళాశాలలు నిర్వహించబడుతున్నాయన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మెటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పకడ్బందీ కార్యాచరణ చేశామన్నారు. రోజూ రెండు అల్పాహారాలు, సన్న బియ్యంతో వండిన అన్నంతో కలిపి ఏడు రకాల పదార్థాలు, గుడ్డు, నెలకు ఆరుసార్లు మాంసాహారంలతో విద్యార్థులకు సంపూర్ణ భోజనం అందించేలా ప్రభుత్వం మెనూ అమలు చేస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

వారానికి ఒకసారి ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతోనే భోజనం చేసి, భోజనం నాణ్యత, మెరుగైన సదుపాయాల కల్పనకు చేపట్టాల్సిన చర్యలు, సమస్యలపై నివేదిక సమర్పిస్తారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో చదివే పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని, బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లోకి అనుమతించడం లేదని, ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ ప్రకారం శుచికరమైన, రుచికరమైన పౌష్టికాహారం విద్యార్థులకు అందించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి

**రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో.రఘునాథపాలెం, జూలై -23:

లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలనిరాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథపాలెం మండలం పరికలబోడు తండా గ్రామంలో బుధవారం మంత్రి పర్యటించి, 3 కోట్ల రూపాయలతో పరికలబోడు తండా నుండి రఘునాథపాలెం చింతగుర్తి జి.పి. రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి క్రాస్ రోడ్ నుంచి పరికలబోడు, కొర్లపూడి క్రాస్ రోడ్డు నుంచి కొర్లపూడి తండా వరకు రోడ్ల నిర్మాణ పనులను నెలన్నర రోజులలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గుడిసెలలో నివసిస్తున్న నిరుపేదల ఫోటో తీసుకుని వస్తే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. రేషన్ కార్డులు పేదలకు అందేలా చూడాలని మంత్రి తెలిపారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు అడిగితే తప్పనిసరిగా మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు. గతం నుంచి తనకు ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు.

గత ఖమ్మం అర్బన్ ప్రాంతాన్ని రఘునాథపాలెం మండలం ప్రత్యేకంగా తాను ఏర్పాటు చేశానని, 33 చెరువులకు ఎత్తిపోతల పథకం నుంచి నీరు తీసుకుని వచ్చానని, మిగిలిన ప్రాంతాలకు కూడా నీరు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

దుతూ ఖమ్మం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. పామాయిల్ పంటను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించే దిశగా నిర్విరామ కృషి చేస్తున్నారని అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో నూతనంగా 3992 రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, రఘునాథపాలెం మండలంలో 980 కుటుంబాలకు రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంజూరైన నూతన రేషన్ కార్డులను గ్రామంలోని మహిళలకు అందజేశారు.

అంతకుముందు మహిళలు కోలాటం, బంజార నృత్యం చేస్తూ మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జెడ్పి సిఈఓ దీక్షా రైనా, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఆత్మ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ కమిటీ చైర్మన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం బుధవారం పాల్గొన్నారు. ప్రజలకుకూటమిపాలనలో సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు త్వరలో చేపట్టబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి తెలియజేశారు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సంబంధం అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో , టీడీపీ సీనియర్ నాయకులు కైకాల శ్రీనివాస్ స్థానిక తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారుల సామార్థ్యాలతోనే విద్యాభివృద్ధి: ఆర్జేడీ విజయభాస్కర్



డుంబ్రిగుడ:-నీలగిరి వార్త ప్రతినిధి

చిన్నారుల విద్యా ప్రమాణిక సామార్థ్యాలతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందని ఆర్ జేడీ విజయభాస్కర్ అన్నారు. మండలంలోని తూటంగి. ప్రాథమికొన్నత, కస్తుర్బా గాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మజీరావుతో కలిసి పర్యవేక్షించారు.. ఆయా పాఠశాలల్లో చిన్నారులకు అందుతున్న విద్య ప్రగతితోపాటు మండల విద్యాశాఖ కార్యాలయం, పాఠశాలల్లో విద్యుత్తు సౌకర్యం, హాజరు శాతంపై క్షుణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలనతోనే విద్యాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసకుంటామని ఆయన హెచ్చరించారు. డిప్యూటీ విద్యాశాఖ అధికారి చెల్లయ్య, మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, సీఆర్టీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాగుల్లో వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి ధనుసరి సీతక్క

**అధికారులకు తగు సూచనలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ములుగు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీచేశారు. ములుగు జిల్లాలోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ, గుండ్ల వాగు వరుద ఉధృతిని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బుధవారం ఇంత జార్గంజ్ పోలీస్ స్టేషన్ ఏరియాలో పిఎస్ పోలీస్ వారు పెట్రోలింగ్ చేయుచుండ గా రైల్వే స్టేషన్ సమీపంలో రవి టిఫిన్ సెంటర్ ముందు ఒక మగ మనిషి ఒక ఆడమనిషి అనుమానస్పదంగా నాలుగు బ్యాగులు పట్టుకొని ఉండగా అట్టి వ్యక్తులను పోలీసు వారు అనుమానం వచ్చి తనిఖీ చేసే ప్రయత్నం చేయగా అట్టి ఇద్దరు వ్యక్తులు భయంతో పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసు వారు అట్టి వ్యక్తులను పట్టుకొని విచారించగా అట్టి వ్యక్తులు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారిగా హిందీ ఒడిస్సా భాష మాట్లాడుచుండగా అట్టి వ్యక్తులను బ్యాగులను తనిఖీ చేయగా అందులో సుమారు 18 కిలోల ఎండు గంజాయి నాలుగు బ్యాగులలో కలదు. ఇద్దరి పంచుల సమక్షంలో వారిని విచారించగా మగ వ్యక్తి పేరు జులియం బెహరా వయసు 60 ఆడమనిషి జులియం కుమారి బెహర వయసు 55 ఇద్దరు భార్యాభర్తలు గ్రామం కట్టంగుమా, గజపతి డిస్ట్రిక్ట్ ఒడిస్సా ,గ్రామంలో కూలి పని చేసుకుంటూ జీవించుచు వారి కూలి పనికి సరైన కూలి గిట్టుబాటు ఆనందున గంజాయి వ్యాపారం చేసి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఒడిస్సా వారి గ్రామం దగ్గరలో గుర్తుతెలియని వ్యక్తి వద్ద సుమారు 18 కిలోల ఎండు గంజాయిని తీసుకొని సోలాపూర్ వెళ్లి అచ్చట 50 వేల రూపాయల కిలో చొప్పున అమ్ముకొనుటకు వెళుచుము. సోలాపూర్ వెళ్ళుటకు ట్రైన్ లో టికెట్ లేకుండా జనరల్ బోగీలో ప్రయాణిస్తుండగా వరంగల్ రైల్వే స్టేషన్ లో టిటి వచ్చి తనిఖీ చేస్తుండగా టీటీ పట్టుకుంటాడని భయపడి ట్రైను దిగినాము. ట్రైన్ వెళ్లిపోగా తిరిగి కోణార్క్ ఎక్స్ప్రెస్ సోలాపూర్ వెళదామా అని ట్రైన్ లేట్ ఉన్నందున రైల్వే స్టేషన్ ముందు టిఫిన్ చేయుటకు బయటికి వచ్చినాము అని చెప్పినారు. వారిని అరెస్టు చేసివరంగల్కోర్టులోహాజరుపరచడం జరుగుచున్నదిో ఇంతేజర్ గంజ్సీఐసుకుర్ ఎస్సైలు నీలోజు వెంకటేశ్వర్లు, తేజ, ఏఎస్ఐ బిక్షపతి సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కి బి వి కె సేవలు గొప్పవి





**ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో జూలై 23 2025:-**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బోడేపూడి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ తెలిపారు బుధవారం బి వి కే ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు ఉచితంగా మిత్ర ఫౌండేషన్ ఎన్నారై పౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలు అందించడం విద్యార్థులు ఉద్యోగాలు కోసం ప్రయత్నాలు చేస్తున్న వారికి నామమాత్రపు ఫీజు తో హాస్టల్ వసతి గ్రంథాలయం కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలతో బి వి కే సేవలు అమోఘమని ఆయన తెలిపారు బి వి కె జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బి వి కే కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు సమాజ సేవలో భాగంగా అంకితభావంతో చేస్తున్న కృషి ఫలితంగా బి వి కే కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయని మహిళలకు నాలుగు నెలలపాటు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడంలో సభ్యుల కృషి ఘనమన్నారు బి వి కే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు అందించడంలో దాతల ఆర్థిక సహకారం కూడా కారణం అన్నారు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కే హిమబిందు సభలో ప్రసంగిస్తూ టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు స్త్రీలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు సభలో పెన్షనర్స్ సంఘం జిల్లా కార్యదర్శి కే నాగేశ్వరరావు టి పి ఎస్ కే జిల్లా కార్యదర్శి పి ఝాన్సీ ఎన్ గోవిందరావు వి వీరభద్రం ఎస్.కె అఫ్జల్ మియా జీ రామారావు టి వెంకట్రావు జాన్ బి సుదర్శన్ పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా ప్రవేశాల తుది విడత వెబ్ కౌన్సిలింగ్ ప్రారంభం






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
తెలంగాణ సాంకేతిక విద్యా శాఖ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం,%ు+ూాూ జజుం-%2025 డిప్లొమా కోర్సుల తుది విడత వెబ్ కౌన్సిలింగ్ జూలై 24, 2025 నుండి రాష్ట్రవ్యాప్తంగా హెల్ప్ లైన్ సెంటర్లలో ప్రారంభమవుతోంది. పాలిటెక్నిక్ ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలలో ప్రవేశాల కోసం, ఈ తుది విడతలో పాల్గొనడానికి అభ్యర్థులు సన్నద్ధమవ్వాలి. ఈ కౌన్సిలింగ్‌లో మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు కూడా తమకు బెటర్‌మెంట్ అవసరమైతే తిరిగి ఆప్షన్లు ఇవ్వవచ్చు. అలాగే, మొదటి విడతలో సీటు పొందని అభ్యర్థులు కూడా ఈ తుది విడతలో అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. అయితే మొదటి విడతలో కౌన్సిలింగ్‌కు హాజరుకాకపోయిన అభ్యర్థులు, తుది విడతకు కొత్తగా స్లాట్ బుక్ చేసుకుని ధృవపత్రాల పరిశీలనకు హాజరుకావలసి ఉంటుంది. ఈ సందర్భంగా టీజీ పాలీసెట్ హెల్ప్ లైన్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ కేంద్రంలో ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. అభ్యర్థులు సకాలంలో అవసరమైన ధృవపత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. బైరిప్రభాకర్ సూచించారు. తుది విడత కౌన్సిలింగ్ ముఖ్య తేదీలు ప్రాథమిక సమాచారం నమోదు, ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ జూలై 23, 2025 (మొదటి విడతలో పాల్గొననివారు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్ %ంశ్రీశీ-ఎశీశీ౧% చేసిన అభ్యర్థులకు జూలై 24, 2025 ఆప్షన్ల ఎంపిక మొదటి విడత సీటు పొందినవారూ, పొందనివారూ జూలై 24 నుండి 25, 2025 వరకు ఆప్షన్ల ఫ్రీజింగ్ చివరి తేది జూలై 25, 2025,తాత్కాలిక సీటు కేటాయింపు జూలై 28, 2025 లోపు ఫీజు చెల్లింపు %ు% వెబ్ సెల్ఫ్ రిపోర్టింగ్, జూలై 28 నుండి 29, 2025 వరకు కాలేజీల్లో హాజరు నమోదు జూలై 28 నుండి 30, 2025. జాయినింగ్ వివరాల అప్డేట్ చివరి తేది జూలై 31, 2025,అకాడమిక్ సెషన్ ప్రారంభం జూలై 28, 2025, ఒరియంటేషన్ క్లాసులు జూలై 28 నుండి 30, 2025 తుది విడత సీటు కేటాయింపు అనంతరం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం తప్పనిసరి. ఫీజు చెల్లించి వెబ్ సెల్ఫ్ రిపోర్ట్ చేసిన అభ్యర్థుల సీటు మాత్రమే స్థిరంగా పరిగణించబడుతుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తుది విడతలో సీటు పొందిన విద్యార్థులకు ఇంటర్నల్ స్లైడింగ్ ద్వారా అదే కళాశాలలో ఇతర బ్రాంచ్‌కు మారేందుకు అవకాశం కూడ ఇంటర్నెట్ స్లయిడింగ్ ద్వార ఉంటుంది వెబ్ ఆప్షన్ల ఎంపిక 02-08-2025 నుండి 03-08-2025 జరుగుతుంది
స్లయిడింగ్ సీటు కేటాయింపు 05-08-2025 కళ్ళ జరుగుతుంది. బ్రాంచ్ మారిన విద్యార్థులు వారి కొత్త బ్రాంచ్ లో రిపోర్టింగ్ 06-08-2025. ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలలో మిగిలిన ఖాళీలను నింపేందుకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడతాయి.
స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ 05-08-2025 నుండి ప్రారంభమవుతుంది ఈ ప్రక్రియ 11-08-2025 కళ్ళ ముగుస్తుంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాలు మరియు ఖాళీల సమాచారం త్వరలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

# పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**అర్హులైన ముస్లిం పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు జారి**






**ఖమ్మం, నీలగిరి వార్తా బ్యూరో జూలై -23:**
పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరానికి 4 పక్కల 4 ఖబరస్తాన్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని, గత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హయాంలో ఖబరస్తాన్ ల ఏర్పాటుకు కృషి చేసి భూమి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారని మంత్రి ప్రశంసిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.
ఖమ్మం నగరంలో అవసరమైన చోట ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఖబరస్తాన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని మంత్రి అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఖబరస్తాన్ లకు కాంపౌండ్ వాల్, షెడ్, బోర్ వెల్ ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఫైర్ స్టేషన్ వద్ద కోటి రూపాయలు ఖర్చు చేసి షాది ఖానా నిర్మించామని, ప్రస్తుతం ఆ షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించామని, ఆ పనులు పూర్తి చేసి హజ్ హౌస్ క్రింద, ముస్లిం కమ్యూనిటీ మీటింగ్ హాల్ గా వినియోగించాలని మంత్రి తెలిపారు.
గతంలో రెండు షాదిఖానాల నిర్మాణానికి రెండు కోట్లు చొప్పున 4 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి గుర్తు చేశారు. ముస్లిం మత పెద్దలందరూ కూర్చుని, అనువైన స్థలం చూపిస్తే షాదిఖానా నిర్మాణం చేపిస్తానని మంత్రి అన్నారు. లక్షల ఎకరాలలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ ముస్లింల అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నుంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 10 శాతం తప్పనిసరిగా ముస్లింలు ఉండాలని అన్నారు. గుడిసెలో ఉండే ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 శాతం పేద ముస్లిం యువతకే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.
డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ ఎల్.బీ. నగర్, ఖానాపురం, కొత్తగూడెం ప్రాంతాలలో 2 ఎకరాల చొప్పున మొత్తం 6 ఎకరాలు ఖబరస్తాన్ ఏర్పాటుకు కేటాయించడం జరిగిందని, 12 కోట్ల రూపాయల విలువ గల భూమి కేటాయించడంలో మంత్రి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఖబరస్తాన్ లో ఒక షట్టర్, బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురంధర్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ముస్లిం ప్రతినిధులు, ప్రజలు,
తదితరులు పాల్గొన్నారు.

# వర్షపాతం సంబంధిత సమాచారం వి ఎం డి ల పై ప్రదర్శించాలి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980**

**9701999645, 9701999676 ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలి.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వర్షపాతం సంబంధిత సమాచారం ప్రజల అవగాహన కోసం వి ఎం డి (వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే) బోర్డ్ ల పై ప్రదర్శించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. బుధవారం జి డబ్ల్యూఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా కు చెందిన వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ కు చెందిన సమాచారాన్ని అందజేయడానికి నగర వ్యాప్తం గా హన్మకొండ బస్ స్టాండ్ సర్కిల్ బల్దియా ప్రధాన కార్యాలయం, పబ్లిక్ గార్డెన్ వరంగల్,ఖాజీపేట రైల్వే స్టేషన్ లలో వేరియబుల్ మెసేజ్ డిస్ప్లే బోర్డ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యం లో అందుకు సంబంధించిన సమాచారాన్ని వి ఎం డి ల పై ప్రదర్శిస్తూ ప్రజలకు అప్రమత్తం చేయాలని బల్దియా ప్రధాన కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1980 ఫోన్ నెం :9701999645, వాట్స్ అప్ నెం: 9701999676 ఏర్పాటు చేశామని కార్పొరేషన్ సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఇట్టి నెంబర్ లలో సంప్రదించి సమస్యలు పరిష్కరించుకునేలా ప్రజల కు అవగాహన కలిగించాలని పబ్లిక్ అనౌన్స్ మెంట్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చునని ఐ సి సి సి ద్వారా ఎప్పటికపుడు వర్షపాత తీవ్రత ను గుర్తిస్తూ క్షేత్ర స్థాయి లో ఉండే అధికారులకు సమాచారం అందజేసి పరిష్కరించేలా చూడాలని 100 కార్యాచరణ లో భాగం గా సి డి ఎం ఏ సూచించినట్లు డ్రైన్ లకు మెష్ లు ఏర్పాటు చేసేలా చూడాలని లోతట్టు ప్రాంతాల్లో ఎప్పటికపుడు డీ వాటరింగ్ చేయాలని బల్దియా పరిధి లోని ఆయా నియోజక వర్గాల్లో శాసన సభ్యులు సూచించిన మేరకు మాన్ సూన్ ముందస్తు ఏర్పాట్లు చేయాలని శానిటేషన్ కు సంబంధించి డ్రైన్ లలో ఎప్పటికపుడు చెత్త తొలగింపు ప్రక్రియ కొనసాగాలని ఒకవేళ భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు ఉండాలని మేయర్ అన్నారు.
కమిషనర్ మాట్లాడుతూ శిథిల భవనాలకు నోటీసుకు ఇచ్చారా అని సిటీప్లానర్ ను అడిగి తెలుసుకున్న కమిషనర్ భారీ వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్న ఆవాసాల్లో నివసిస్తున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని ఒకవేళ అనుకోని ఘటనలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం రంగ సముద్రం ను మేయర్, కమిషనర్ పరిశీలించి వినాయక నిమజ్జనానికి 15 రోజుల ముందే మొత్తం పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి ఎస్ ఈ, సి పి మహేందర్ రవీందర్ రాడేకర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ శ్రీనివాస్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు సానిటరీ సూపర్ వైజర్ లు ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం తోటి లాభాల్లోకి టీజీఎస్ఆర్టిసి

**ఆర్టీసీకి ఊపిరి మహాలక్ష్మి పథకం.**

**హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్.**



**హనుమకొండ నీలగిరి వార్త.**
మహాలక్ష్మి పథకం తోటి ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని హనుమకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) రమేష్ రాథోడ్ అన్నారు. మహాలక్ష్మి పథకం డిసెంబర్ 9, 2023 నుండి అమలై నేటి వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా స్థానిక హనుమకొండ బస్టాండ్ లో ఈరోజు ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ ఏర్పాటు చేసిన మహిళా అభినందన సభలో హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసించారు . ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ 200 కోట్ల మహిళా ప్రయాణికులను వారి గమ్మన స్థానానికి చేరవేర్చి రూపాయలు 6680 కోట్ల ప్రయాణం చార్జీలను ఆదా చేసినందుకు రాష్ట్ర మహిళలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకప్పుడు ఆర్టీసీ నష్టాలు ఉండేదని కానీ నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో నష్టాలు పోయి లాభాల బాటలో కి వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్క బస్సులో 70 శాతం మహిళా ప్రయాణికులు ఉంటే కేవలం 30 శాతం మాత్రమే పురుష ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని అన్నారు. మహిళలకు ఎన్నో పనులు ఉంటాయని ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారం చేసుకునే వాళ్ళు, కాలేజీలకు వాళ్లు మార్కెట్కు వచ్చేవాళ్ళు హాస్పిటల్లో పనిచేసేవాళ్లు, షాపుల్లో పనిచేసే వాళ్లు ఇంకా అనేక రంగాల్లో పనిచేసే వాళ్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని ప్రయాణ ఖర్చులు పూర్తిగా ఉచితం అవడంతో వారి జీవనశైలి లో మార్పు వచ్చిందని అన్నారు. ఆర్టిసి కూడా అనేక డిపో లు నష్టాలు చవి చూశాయని ఈ పథకం వల్ల ఆర్టీసీ లాభాల బాట పట్టిందని అన్నారు. అంతేకాక ఈ పథకం వల్ల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలోని మహిళలందరూ ఉపయోగించుకొని ఉన్నత స్థితికి రావాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. కార్యక్రమం ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిన ప్రయాణికుల రద్దీ దృశ్య 112 ఎలక్ట్రికల్ బస్సులను వరంగల్ టూ డిపోలో ప్రవేశపెట్టామని 40 కొత్త డీజిల్ బస్సులను కూడా ప్రవేశపెట్టాలని అన్నారు ఏ టువంటి కంప్లైంట్స్ లేకుండా మహిళల రద్దీకణుగుణంగా ఈ బస్సులను ప్రవేశపెట్టామని అన్నారు దేశంలోనే కర్ణాటక రాష్ట్రం తర్వాత మన రాష్ట్రంలో ఈ పథకం ప్రవేశపెట్టిందని అలాగే మన రాష్ట్రంలో నూటికి నూరు శాతం ఈ పథకం అమలవుతుందని అన్నారు డ్రైవర్ కండక్టర్లు బస్సులో ఎంతమంది ఎక్కిన ఇసుక్కోకుండా శ్రమ అనుకోకుండా పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రయాణికులందరిని క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుస్తున్న చేస్తున్నారని అన్నారు వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు అలాగే ఈ పథకానికి సహకరిస్తున్న మహిళ లందరికీ టీజీఎస్ఆర్టిసి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా ఉపన్యాస పోటీలు, ఎస్సే రైటింగ్ పోటీలు పెట్టడం జరిగింది అని అన్నారు. ఈ పోటీలో గెలుపొందిన వారందరికీ ఆర్డిఓ రమేష్ రాథోడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ పోటీల్లో ఎస్సే రైటింగ్ లో ఆదిత్య 9%ష్ట్ర% క్లాస్, ఎస్. జైవీర్ 8 %ష్ట్ర% క్లాస్, కే సారిక డిగ్రీ థర్డ్ ఇయర్. బి సరిత బీఎస్సీ సెకండ్ ఇయర్, బి సరస్వతి బీకాం లు బహుమతులు గెలుచుకున్నారు అలాగే రెగ్యులర్ ప్రయాణికులకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వరంగల్ 1 డిపో మేనేజర్ పి. అర్పిత , అసిస్టెంట్ మేనేజర్ సి. హెచ్. సంతోష్ కుమార్,అసిస్టెంట్ ఇంజనీర్ (ఎం) అమల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కీర్తి, ఆర్టీసీ సిబ్బంది, మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

# వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి హుండీ లెక్కింపు





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు విప్పి లెక్కింపు జరుపగా రూ.ఎ 88,41,510=00 (అక్షరాల ఎనభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేయి ఐదు వందల పది రూపాయలు మాత్రమే) ఆదాయం సమకూరినది. అట్టి ఆదాయము యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచినందు జమచేయనైనది. విదేశీ కరెన్సీ 581 యూ.ఎస్.ఏ డాలర్లు, 20యు.ఏ.ఈ దిరమ్స్, 25 కెనడా డాలర్లు, 11 ఖతర్ సెంట్రల్ బ్యాంకు రియాల్స్, 20 యూరోలు, 13 మలేషియా రింగేట్స్, 10 ఆస్ట్రేలియా డాలర్లు, 10 నేపాల్ రూపాయలు లభించారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం వెండి తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ కార్యక్రమానికి పర్యవే క్షకులు గా దేవాదాయ శాఖ పరిశీలకులు శ్రీ డి. అనిల్కుమార్, దేవాలయ చైర్మన్ డా|| బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ టి. వీరన్న, శ్రీమతి ఎన్. సుగుణ, శ్రీమతి ఎం. మయూరి, శ్రీమతి జి. స్రవంతి, శ్రీ ఓ. పూర్ణచందర్, శ్రీ బి. సతీష్, శ్రీ జె. వెంకటేశ్వర్లు, అనంతల శ్రీనివాసరావు, ఈ.ఓ ఏ.సి శేషుభారతి ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు మరియు శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ జి. కృష్ణారెడ్డి మరియు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు శ్రీ జి. నవీన్ ఆధ్వర్యంలో సభ్యులు 180 మంది దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవనశైలిలో మార్పులతోనే మానసిక వికాసం

**ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్**

**డాక్టర్ కె. రాజ్ కుమార్**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ప్రతి మనిషి జీవన శైలి లో మార్పులు,ప్రశాంతత తోనే మానసిక వికాసం ( ఉల్లాసం) ఉంటుందని ప్రముఖ న్యూరో సైకియా ట్రిస్ట్ వైద్యులు డాక్టర్ కుర్న రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచంలో25 కోట్ల పైచిలుకు మానసిక సమస్యలతో బాధ పడుతున్నారని, శరీరక సమస్యలకు అనుగుణంగా మానసిక సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. నేడు మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకపోవడం, మానసిక వ్యాధులతో ఉండే వాళ్ళని చిన్న చూపు చేసి చూడడం జరుగుతుంది. వీటన్నిటికీ ప్రధానం ఒత్తిడి, డిప్రషన్, మానసిక వ్యాకులత, నిద్రలేమి, బుద్ధి మాంద్యం గల పిల్లల్లో మనస్తత్వ మార్పు,మద్యం దుమపానానికి అలవాటు పడటం పలు కారణాలు ఉన్నాయన్నారు. మానసిక సమస్యలు మొదట్లోనే గుర్తించి మానసిక వైద్య నిపుణుల సూచనలు, వైద్యం క్రమంగా వాడటం వలన, మందుల తో పాటు జీవన శైలి లో మార్పులు, సామాజికమరియుకటుంబంయొక్క అండ తోడుంటే అట్టివ్యక్తి మానసిక వికాసానికి గుర్తుగా నిలుస్తాడని తెలిపారు.

# విజయవంతమైన జాబ్ మేళా

**క్రమశిక్షణ,నైపుణ్యత ఉంటే ఉద్యోగం పొందటం సులువు. వేల్పుల విజేత**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూలై 23:**
నగరంలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల వేదికగా సమర్థనం ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజేత మాట్లాడుతూ. క్రమశిక్షణ నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగంలో రాణించవచ్చని ఈ జాబ్ మేళాలో ఎక్కువగా మహిళలు హాజరు కావడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ రోజుల్లో ఉపాధిని పొందేందుకు చాలా శిక్షణ మార్గాలు ఉన్నాయని తద్వారా నైపుణ్యత పెంచుకొని ఉపాధి పొందేందుకు కృషి చేయాలని అన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఉంటే ప్రైవేట్ రంగంలో సైతం ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ప్రతిభతో ఉద్యోగం పొందాలని ఆకాంక్షించారు. జాబ్ మేళా నిర్వాహకులను అభినందించారు. 30 కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్ మేళా నందు 250 పైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమర్థనం రిపోర్టింగ్ ఆఫీసర్ సెంథిల్, తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ నలుపు శ్రావణ్ కుమార్, దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కోడిరెక్క ఉమా శంకర్ మరియు వివిధ కంపెనీల హెచ్.ఆర్ లు పాల్గొన్నారు.





